NEWS LINE తెలుగు

ఇది తెలంగాణం

www.newslinetelugu.com

తెలుగు దినపత్రిక

Read share follow
www.newslinetelugu.com
NewsLineTelugu
News-Line-Telangana
NewsLineTelugu
#newslinetelugu

సంపుటి-2, సంచిక - 18, పేజీలు:08 వెల:4/- హైదరాబాద్, శనివారం, 13.07.2024

ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల పాత్రపై అనుమానాలు?

కావాలనే కేసును సాగదీస్తున్నారా?

బెయిల్ రాకుండా చేస్తున్నారా?

ఛార్జిషీటు నమోదు కాకపోవడానికి కారణం ఏంటి?

ఎందుకు పదేపదే రిజక్ట్ అవుతోంది?

విచారణకు ముందు జడ్జి ఛాంబర్‌లోకి పోలీసులు?

ఎవరి ప్రయోజనాల కోసం ఇదంతా?

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ రాకుండా కావాలనే ఆలస్యం చేస్తున్నారా? ప్రతిసారి ఛార్జిషీట్ రిజక్ట్ అవ్వడంలో ఉన్న మతలబు ఏమిటి? 90 రోజులైనా బెయిల్ రాకపోవడంలో ఆంతర్యం ఏమిటి? అసలు ఆధారాలు ఉన్నాయా? ఉంటే ఛార్జ్‌షీట్ ఎందుకు సరిగ్గా దాఖలు చేయడం లేదు? ఈ ప్రశ్నలకు సమాధానాలు పోలీసుల దగ్గరే ఉందని పలువురు విశ్లేషిస్తున్నారు. ప్రతి అంశం వాళ్ల చుట్టూనే తిరుగుతోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎవరివో ప్రయోజనాల కోసం వాళ్లు పనిచేస్తున్నారన్న సందేహం కలగక మానదని కుండబద్దలు కొడుతున్నారు.



తెలంగాణం, బ్యూరో(జూలై 12):

సాధారణంగా ఏ కేసులో అయినా 90 రోజుల్లో బెయిల్ అనేది సర్వసాధారణం. ఈ విషయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చాలా కేసుల్లో స్పష్టం చేసింది. చట్టాల ప్రాథమిక సూత్రం బెయిల్ అని, జైలు కాదని స్టేట్ ఆఫ్ రాజస్థాన్, జైపూర్ వర్సెస్ బాల్‌చంద్ అలియాస్ బాలయ్ కేసులో 1977 సెప్టెంబర్ 20న చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. కానీ కొన్నిసార్లు కక్షపూరిత రాజకీయాల నేపథ్యంలో ఈ తీర్పు కూడా విస్మరణకు గురవుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు 100 రోజులైనా బెయిల్ రాకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నది పలువురి న్యాయనిపుణుల వాదన. ఈ కేసులో ఛార్జిషీట్స్ పదేపదే రిజక్ట్ అవ్వడం, బెయిల్ తిరస్కరణకు గురవ్వడం పోలీసులు ప్రయత్నపూర్వకంగా చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. కావాలనే బెయిల్‌ను ఆలస్యం చేస్తున్నారని విమర్శలున్నాయి.

శుక్రవారం నాటి నాంపల్లి కోర్టు తీర్పును విశ్లేషిస్తే ఈ వాదనకు బలం చేకూరుతోంది. ఈ కేసులో మ్యాండేటరీ బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. కోర్టులో వాళ్లు బెయిల్ పిటిషన్ వేసిన ప్రతిసారీ తిరస్కరణకు గురవుతూనే ఉంది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా ఏ2 ప్రణీత్ రావు, ఏ3 తిరుపతన్న, ఏ4 భుజంగ రావు, ఏ5 రాధాకిషన్ రావులకు కస్టడీ పూర్తయిందని, ఇప్పటివరకు ఛార్జిషీట్ నమోదు కానందున వారికి బెయిల్ ఇచ్చే అధికారం కోర్టుకు ఉందని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. ఈ వాదనపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశామని, దాన్ని తిప్పి పంపినంత మాత్రాన అసలు దాఖలు చేయనట్టు కాదని వారు వాదించారు. ఈ కేసులో మూడున్నర నెలలు గడుస్తున్నా

మిగతా 2 లో »»



ఏకలవ్య నియమకాల్లో ఉత్తరాది ఆధిపత్యం!

హిందీ పేరుతో అనర్హులుగా ముద్ర

అభ్యర్థుల ఎంపికలో భాష ప్రధాన సమస్య

ఫిజిక్స్ చెప్పే వారికి కూడా హిందీ లాంగ్వేజ్ క్వాలిఫై టెస్ట్

ఈ నిబంధనపై సర్వత్రా విమర్శలు

ఈఎంఆర్ఎస్‌లో అవకాశాలు కోల్పోతున్న దక్షిణ భారతీయులు

"ఇంగ్లీష్ సార్ వచ్చి ఇంగ్లీష్ లెసనే హిందీలో ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు. మాకు ఎలా అర్థమవుతుంది సార్. మాకు ఇంగ్లీష్‌లో చెప్పండి సార్ అంటే మాకు ఇంగ్లీష్ రాదు, తెలుగు రాదు. మీరే హిందీ నేర్చుకోండి అంటున్నారు. మేమెలా నేర్చుకోగలం సార్. ఏదైనా ప్రాబ్లం ఉంటే చెప్పండి అంటున్నారు. ప్రిన్సిపాల్‌కి లెటర్ రాశాం" ఇది ఓ గిరిజన విద్యార్థిని ఆవేదన. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో తెలంగాణలోని గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేపట్టిన నియామకాలలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. కేవలం ఉత్తరాది వారితో ఖాళీలను భర్తీ చేయడంతో స్థానిక తెలుగు పిల్లలకు భాష అతిపెద్ద సమస్యగా మారింది.

మిగతా 2 లో »»



ఆస్పత్రిలోనే బక్క జడ్సన్ దీక్ష!

నిరుద్యోగులకు న్యాయం జరగాల్సిందేనని పట్టు

10 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జడ్సన్

పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలింపు

పట్టించుకోని రేవంత్ సర్కార్

మిగతా 2 లో »»


డీఎస్సీ వాయిదా లేనట్టేనా?

ఒకవైపు హాల్ టికెట్స్.. మరోవైపు సన్నాహాలు

అభ్యర్థుల విజ్ఞప్తులను పట్టించుకోని సర్కార్

విద్యార్థుల, నిరుద్యోగుల ఆందోళనలంటే లెక్కలేనితనం!

దీక్షలను సైతం లైట్‌గా తీసుకుంటున్న సీఎం రేవంత్



"ఎవరు ఏదైనా చేసుకోండి.. మేము చేసేది చేస్తాం" అన్నట్టుగా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తోంది. డీఎస్సీ పరీక్షలపై ముందుకే వెళుతోంది కానీ, వెనకడుగు వేసే ప్రసక్తే లేదంటోంది. పరీక్షలు వాయిదా వేయాలంటూ విద్యార్థులు, నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా ఆ దిక్కే చూడటం లేదు. బక్క జడ్సన్ లాంటి దళిత నేతలు ప్రాణాలు పణంగా పెట్టి దీక్షలు చేస్తున్న ప్రభుత్వ పెద్దల మనసులు కరగడం లేదు. పైపెచ్చు 'తలకుమాసినోళ్లు' అంటూ తిట్లదండకం అందుకుంటున్నారు. స్పాన్సర్డ్ నిరసనలంటూ అవహేళన చేస్తున్నారు. ఈ రాష్ట్ర యువత అంటే నిర్లక్ష్యమా లేక అధికారముందనే అహంకారమా? ఇప్పుడు ఇవే ప్రశ్నలు ప్రతి ఒక్కరి మదిలో మెదులుతున్నాయి.



తెలంగాణం, హైదరాబాద్(జూలై 12):

డీఎస్సీ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 18 నుంచి డీఎస్సీ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు గురువారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 29న మొత్తం 11,062 పోస్టుల భర్తీకి సర్కారు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. జులై 18 నుంచి సీబీటీ బేసిడ్ టెస్ట్ నిర్వహించనుంది. సీబీఆర్‌టీ విధానంలో రోజుకు రెండు షిఫ్ట్‌లలో డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. అయితే పరీక్షలను వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు చేస్తున్న వినతులను, విజ్ఞప్తులను, వారి ఆవేదనలను రేవంత్ సర్కార్ అస్సలు పరిగణలోకి

మిగతా 2 లో »»



రాష్ట్రంలో గంజాయి ఘాటు

రెచ్చిపోతున్న గ్యాంగులు

విచ్చలవిడిగా అమ్మకాలు

మత్తులో నేరాలు, ఘోరాలు

అంతంత మాత్రంగానే చర్యలు

3 లో »»

మరో నేతన్న ఆకలి చావు

3 లో »»



ఎంపీ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులు!

అందుకే తక్కువ సీట్లు

కురియన్ కమిటీతో ఫిరోజ్ ఖాన్

తెలంగాణం, హైదరాబాద్(జూలై 12): పార్లమెంట్ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టడం వల్లే కాంగ్రెస్ పార్టీకి తక్కువ సీట్లు వచ్చాయని కురియన్ కమిటీకి కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ నివేదిక ఇచ్చారు. ఎంఐఎంతో బహిరంగ దోస్తీ చేసి.. చార్మినార్ వంటి స్థానాల్లో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని పోటీకి నిలబెట్టిందని ఫిరోజ్ ఖాన్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఓట్ పోలరైజేషన్ చేయలేదని.. పొలిటికల్ పోలరైజేషన్ చేసిందని కమిటీకి వివరించారు. కార్యకర్తలు కష్టపడ్డప్పటికీ..నాయకులు చేసిన తప్పుల వల్ల కాంగ్రెస్ కొన్ని పార్లమెంట్ స్థానాల్లో ఓటమి పాలు కావాల్సి వచ్చిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి వచ్చిన

మిగతా 2 లో »»

అంబానీ ఇంట పెండ్లి సందడి

శుక్రవారం ముగిసిన కీలక ఘట్టం

నేడు జరగనున్న శుభ్ ఆశీర్వాద్

కొడుకు పెళ్లిలో అంబానీ భావోద్వేగం

తలుక్కుమన్న తారాలోకం



తెలంగాణం, ముంబై (జూలై 12): ప్రపంచ కుభేరుల్లో ఒకరు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఇంట ఈ ఏడాది మార్చి నెల నుండి పెళ్లి వేడుకలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. శుక్రవారం అంబానీ కుమారుడు అనంత్, ప్రారిశ్రామికి వేత్త వీరేన్ మర్చంట్ కూతురు రాధిక మర్చంట్ దండలు మార్చుకున్నారు. గురువారం సంగీత్ లో కుటుంబ సభ్యులు, సెలబ్రెటీలు సందడి చేయగా శుక్రవారం ముంబై బాంద్రా కుర్లా ప్రాంతంలోని జియో వరల్డ్ కాంప్లెక్స్ లో అనంత్ రాధిక ఒక్కటయ్యారు. వీరు దండలు మార్చుకున్న సమయంలో అంబానీ కుమారుడి పెళ్లి చూసి భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కండ్ల నుండి ఆనంద భాష్పాలు వచ్చాయి. అయితే దండలు మార్చుకోగానే వీరి వివాహం పూర్తవ్వలేదు. శుక్రవారం ముఖ్య ఘట్టమైన 'శుభ్ వివాహ్' పూర్తవ్వగా, నేడు 'శుభ్ ఆశీర్వాద్', ఎల్లుండి 'మంగళ్ ఉత్సవ్'తో వివాహ వేడుక పూర్తి కానుంది. ఈ వివాహానికి ఆకాశమంత పందిరి వేయగా...3వేల రకాల వంటకాలు వంటకాలు చేయించారు. హాలీవుడ్ నుండి పాప్ సింగర్లను పిలిపించి వారితో పాటలు పాడించారు. అంతే కాకుండా డ్యాన్సులు చేయించారు. బాలీవుడ్ తో పాటూ కోలీవుడ్, టాలీవుడ్ లో ప్రముఖ స్టార్లను వివాహానికి ఆహ్వానించగా వారు ప్రత్యేక డ్రెస్సులో వచ్చి సందడి చేశారు. కేవలం దేశంలోని సెలబ్రెటీలే కాకుండా ప్రపంచం నలుమూలల నుండి పాపులర్ సెలబ్రెటీలు వచ్చి పెళ్లిలో సందడి చేశారు. ఇక టాలీవుడ్ నుండి ఈ వివాహానికి రామ్ చరణ్ దంపతులు, మహేశ్ బాబు, వెంకటేష్ హాజరయ్యారు. అదే విధంగా దేశంలోని పలువురు కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు వివాహానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేష్ కూడా నేడు వివాహానికి హాజరవుతారని ప్రచారం జరుగుతోంది.









వానమ్మా.. ఒక్కసారన్నా వచ్చిపోవమ్మా

రాష్ట్రంలో కరువు పరిస్థితులు

వానల కోసం పలుచోట్ల పూజలు

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 12):

వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు పూర్తవుతున్నా వర్షాలు సరిగా కురవడంలేదు. దీంతో ఈ ఏడాది కరువు తప్పేలా లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైనా తాగునీరు, సాగునీరుకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమై నెల దాటుతున్నా కామారెడ్డి పట్టణంలో భారీ వర్షాల జాడ లేదు. దీంతో నల్లాల్లో నీళ్లు రాకపోవడంతో ప్రతి ఇంటి ముందు డ్రమ్ములు దర్శనం ఇస్తున్నాయి. వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో ఇండ్లలోని బోర్లలో సైతం నీళ్లు రాకుండా పోయాయి. ఇప్పటికీ ఆ నీటి సమస్య కొనసాగుతూనే ఉండగా, రోజురోజుకీ తీవ్రమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేవలం కామారెడ్డిలోనే కాకుండా రాష్ట్రంలోని చాలా పట్టణాలు, పల్లెల్లో ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో

మిగతా 2 లో »»



ఆస్పత్రిలోనే బక్క జడ్సన్ దీక్ష!

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 12):

కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఆస్పత్రిలోనే దీక్షకు దిగారు. బెడ్ మీద ఉన్నా ఆయన దీక్ష విరమించేది లేదని పట్టుబట్టారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు దీక్ష విరమించనని తేల్చి చెప్పారు. ఒకపక్కన డాక్టర్లు హెచ్చరిస్తున్నా ఆయన పట్టువదలడం లేదు. గత కొద్దిరోజులుగా నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటూ తమ ఇంట్లోనే జడ్సన్ దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన పరిస్థితి విషమించడంతో వెంటనే ఆయనను నిమ్స్‌కు తరలించారు. డీఎస్సీ పరీక్షల వాయిదాతో పాటు మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఫలితాలు 1:100 ప్రకారం ఇవ్వాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలు డిసెంబర్‌లో నిర్వహించాలని, జీవో 46 డిమాండ్ చేస్తూ దీక్షలో కూర్చున్నారు. మొదట ఓయూ జేఏసీ నేత మోతీలాల్ నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని దీక్ష చేశారు. ఆయన దీక్ష విరమించిన అనంతరం బక్కా జడ్సన్ దీక్షలో కూర్చుకున్నారు. బక్క జడ్సన్ కు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా, ఉద్యమకారుడిగా గుర్తింపు ఉంది. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తరవాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు కురిపించారు. ఈ నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఆ తరవాత ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం నిరుద్యోగుల హక్కుల కోసం కొట్లాడుతున్నారు. ఆయన పరిస్థితి విషమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బ్రాహ్మణుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

సీఎం రేవంత్‌కు హరీశ్ రావు బహిరంగ లేఖ




తెలంగాణం, హైదరాబాద్(జూలై 12): రాష్ట్రంలోని పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి ఆర్థిక మద్దతును అందించాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను సహృదయంతో కేసీఆర్ ప్రారంభించారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిషత్ పరిస్థితి అగమ్యగోచరం కావడం బాధాకరమన్నారు. విద్య, స్వయం ఉపాధి, వేద విద్యకు ప్రోత్సాహం కోసం అమలు చేసిన వివిధ పథకాలు ఆగిపోవడం విచారకరమన్నారు. అసలు బ్రాహ్మణ పరిషత్ ఉన్నట్టా? లేనట్టా? అనే ఆందోళన బ్రాహ్మణ సామాజిక వర్గంలో నెలకొందన్నారు. కానీ, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బ్రాహ్మణ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దీంతో సంక్షేమ పరిషత్ ద్వారా అమలు చేసే పథకాలు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా మీరు స్పందించి, ఎంతో మంది పేద బ్రాహ్మణులకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావిస్తూ..వాటిని తక్షణం పరిష్కరించాలని కోరారు.

సీఎం గారూ.. వీటిని పరిష్కరించండి!

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు గతంలో లాగానే నిధులు విడుదల చేయాలి. వార్షిక బడ్జెట్ లో ఏటా వంద కోట్లు కేటాయించాలి. బ్రాహ్మణ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. విదేశీ విద్య పథకానికి దరఖాస్తు చేసుకొని, ఎంపికైన 300 మంది విద్యార్థులు ఇప్పటికే విదేశాల్లో చదువుతున్నారు. వారికి స్కాలర్ షిప్స్ అందకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన రూ.30 కోట్ల నిధులు తక్షణమే విడుదల చేయాలి. 202324 ఏడాదికి గాను ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న 344 మంది విద్యార్థులకు తక్షణమే ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలి. బ్రాహ్మణ ఎంటర్‌ప్రెన్యూయల్ స్కీం ఆఫ్ తెలంగాణ (బెస్ట్) కింద దరఖాస్తు చేసుకొని, ఎంపికైన 497 మందికి సంబంధించిన రూ.16 కోట్లు విడుదల చేయాలి. 706 మందికి ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తి చేసి, 2023 24 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న 1869 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించాలి. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో పని చేస్తున్న ఉద్యోగులకు ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి. వేద పాఠశాలల్లోని వేద పండితులకు ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న రూ.5వేల గౌరవ వేతనాన్ని తక్షణం చెల్లించాలి. 75 ఏళ్లు పైబడిన వేద పండితులకు ఇచ్చే రూ. 5వేల భృతి ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వారికి ఆర్థిక చేయూత ఎంతో అవసరం కాబట్టి వెంటనే చెల్లించాలి. సూర్యపేట, ఖమ్మం, మధిరలో నిర్మించతలపెట్టిన బ్రాహ్మణ సదనాల పనులు ఆగిపోయాయి. వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి.

డీఎస్సీ వాయిదా లేనట్టేనా?

మొదటిపేజీ తరువాయి



తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. పరీక్షలకు సిద్ధం కావడానికి తమకు కనీసం మూడు నెలల గడువు కావాలని కోరుతున్నారు. అయినా వారి గోస పట్టనట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. దీనికి కూడా వక్రభాష్యాలు చెబుతూ జనాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసింది. డీఎస్సీ అభ్యర్థులను అనరాని మాటలు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఒకపక్క ప్రభుత్వ ఏర్పాట్లు చూస్తుంటే వాయిదా లేనట్టుగానే కనపడుతోంది. ఎవరు ఏమనుకున్నా తాము చేసేది మాత్రం చేస్తామన్నట్టుగా సర్కార్ వ్యవహరిస్తోంది. డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా ఆందోళనకు దిగిన విద్యార్థులు, నిరుద్యోగులపై దాడులకు సైతం వెనకాడటం లేదు. ఆఖరుకి మీడియాపై కూడా దాడి చేశారు పోలీసులు. ఇప్పటి పరిస్థితులు నాటి ఉద్యమ రోజులను గుర్తు చేస్తున్నాయని పలువురు ఉద్యమకారులు ఆవేదన చెందుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు కవ్వింపు చర్యలకు పాల్పడటం, లకారపు భాషలో రాయకూడని పదజాలాన్ని వినియోగించడం చర్చనీయాంశంగా మారాయి. ఓయూను పోలీస్ పహారాలోకి నెట్టేసి విద్యార్థుల ఆందోళనను అణచివేసే ప్రయత్నం చేసింది సర్కార్. ఇంత కఠినంగా వ్యవహరిస్తున్న సర్కార్.. పరీక్షలు నిర్వహించడానికే మొగ్గు చూపుతోంది కానీ, వాయిదా వైపుగా ఆలోచించడం లేదు.



మునుగోడులో తాగుబోతుల వీరంగం

తెలంగాణం, మునుగోడు (జూలై 12):

మునుగోడులో శుక్రవారం తాగుబోతులు వీరంగం సృష్టించారు. మద్యం దుకాణం వద్ద మత్తులో రోడ్డుపై వచ్చి వెళ్లే వారితో దుర్భాషలాడుతూ గొడవకు దిగారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయినప్పటికీ మందుబాబులు భయపడకుండా పోలీసుల ముందే స్థానికులపై దాడికి యత్నించారు. చివరికి పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకుని స్టేషన్ కు తరలించారు. ఇక దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా చక్కర్లు కొడుతోంది. అయితే మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇటీవల నియోజకవర్గంలో బెల్టు షాపులను లేకుండా చేశానని ప్రకటించారు. పాలాభిషేకాలు సైతం చేయించుకున్నారు. దీంతో ఆయనపై స్థానికులు సెటైర్లు వేస్తున్నారు.



కాంగ్రెస్ నేత ఆగంరెడ్డి ఆగడాలు

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

తెలంగాణం, సిద్దిపేట(జూలై 12): కాంగ్రెస్ నేత వేధింపులకు తాళలేక ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దమ్మక్కపల్లిలో చోటుచేసుకుంది. రైతు బండి పెద్దోళ్ల కిష్టయ్య భూమిపై ఆగంరెడ్డి అనే వ్యక్తి వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధితుడు వెల్లడించాడు. తమ భూమిని ఆగం రెడ్డి లాక్కోవడానికి ప్రయత్నించాడని ఆరోపించాడు.

వివరాల్లోకి వెళితే, భూమిని కొలిచి సరైన వివరాలు తెలిపాలని సర్వేయర్‌ను కిష్టయ్య కోరాడు. కానీ, సర్వేయర్‌పై ఆగంరెడ్డి బెదిరింపులకు పాల్పడ్డాడని కిష్టయ్య వాపోయాడు. దీంతో సర్వేయర్ తప్పుడు రిపోర్ట్ ఇచ్చాడని, ఈ విషయంలో తనకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన చెందుతున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపానికి గురైన కిష్టయ్య పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాలపడ్డాడు. గమించిన స్థానికులు అతన్ని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, భూమిని తిరిగి ఇవ్వాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలని ఆగంరెడ్డి డిమాండ్ చేస్తున్న విషయాన్ని కుటుంబసభ్యులు తెలిపారు. లేదంటే ఊర్లోనే ఉండనివ్వనని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. కాగా, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డికి అనుచరుడిగా ఆగంరెడ్డికి పేరుందని స్థానికులు తెలిపారు.

ఎంపీ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులు!

మొదటిపేజీ తరువాయి



ఫలితాలపై కురియన్ కమిటీ విచారణ రెండవ రోజు కూడా కొనసాగింది. ఎంఐఎం పార్టీతో పెట్టుకున్న రహస్య పొత్తు వల్ల కరీంనగర్, సికింద్రాబాద్, నిజామాబాద్, మల్కాజ్ గిరి, చేవెళ్ల, మహబూబ్ నగర్, మెదక్ పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ గెలిచిందని ఫిరోజ్ ఖాన్ అన్నారు.

ఎంఐఎం వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి నష్టం చేసిందని.. కాంగ్రెస్, ఎంఐఎం రహస్య పొత్తు వల్ల రాష్ట్రంలో బీజేపీ బలం పెరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎంకి మద్దతివ్వడం వల్ల హిందువుల ఓటు బ్యాంకు బీజేపీ మళ్లిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఎంఐఎంతో కాంగ్రెస్ దోస్తీని ప్రజలు ఆహ్వానించలేదని అందుకే.. 8 స్థానాల్లో ఓడించారని ఫిరోజ్ తెలిపారు. ఎంఐఎంతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసి ఉంటే.. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచేదని తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీని సైతం తాను ఓడించే వాడినని ఆయన అన్నారు.

ఎస్సై ఆత్మహత్య కేసులో కానిస్టేబుళ్లు సస్పెండ్

ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ



తెలంగాణం, అశ్వారావుపేట (జూలై 12): ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య కేసులో నింధితులపై ఉన్నతాధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకుంటున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చనిపోయే ముందు శ్రీనివాస్ ఇచ్చిన వాంగ్మూలంలో తనను ఆంధ్రకు చెందిన నలుగురు కానిస్టేబుల్స్ సన్యాసి నాయుడు, శేఖర్, సుభాని, శివ నాగరాజు సహా సీఐ వేదించారని చెప్పారు.

కులం పేరుతోనూ తనను దూశించారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎస్ఐ శ్రీరాములు చనిపోయి ఐదు రోజులు అవుతోంది. చనిపోయే ముందు బాధితుడే స్వయంగా తనను వేధింపులకు గురిచేశారని చెప్పినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఉన్నాతాధికారులపై, ప్రభుత్వంపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు ముందడుగు వేసినట్టు తెలుస్తోంది. అయితే నింధితులను కేవలం సస్పెండ్ చేయడంపై బాధిత ఎస్సై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తన భర్తను వేధించిన వారిని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



ఏకలవ్య నియమకాల్లో ఉత్తరాది ఆధిపత్యం!

తెలంగాణం, బ్యూరో(జూలై 12):

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల దేశ వ్యాప్తంగా 707 జూనియర్ స్కూల్ అసిస్టెంట్లను, 7,702 టీచింగ్/నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించింది. రాష్ట్రంలో 23 ఫంక్షనల్ ఏకలవ్య స్కూల్స్ ఉండగా, 47 జూనియర్ స్కూల్ అసిస్టెంట్లను నియమించింది కేంద్రం. అందులో 44 మంది కేవలం హర్యానాకు చెందినవారున్నారు. రాష్ట్రం నుంచి ఒక్కరూ లేకపోవడం గమనార్హం. ఇతర దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక 478 టీచింగ్/నాన్ టీచింగ్ సిబ్బందిలో తెలుగు అధ్యాపకులు మినహా తెలంగాణకు చెందిన వారు ఎవరూ లేరు. వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, సౌత్ ఇండియన్స్‌ను ఎంపిక చేయకపోవడానికి ప్రధాన కారణం హిందీ లాంగ్వేజ్ టెస్ట్. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్ కావడానికి హిందీ లాంగ్వేజ్ టెస్ట్ క్వాలిఫై అవ్వడం తప్పనిసరనే నిబంధన పెట్టారు. ఇంకో విషయం ఏంటంటే.. ఏ ఫిజిక్సో, మ్యాథ్సో చెప్పే హిందీ మాట్లాడే రాష్ట్రానికి చెందిన అభ్యర్థి కూడా హిందీ భాషలో క్వాలిఫై అవ్వాలనే నిబంధన పెట్టడం విచిత్రంగా ఉంది. ఈ నిబంధన కారణంగా దక్షిణ భారతదేశానికి చెందిన ఎంతో మంది అభ్యర్థులు హిందీ రాని కారణంగా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేశారు. అయితే ఇంగ్లీష్ భాషపై పట్టులేని వారిని కూడా హిందీ పరీక్షలో క్వాలిఫై అయ్యారంటూ ఇంగ్లీష్ సబ్జెక్టుకు ఎంపిక చేయడం పలు సమస్యలకు కారణం అవుతుంది.

> **సెలక్షన్ లిస్ట్‌లో 'సౌత్ ఇండియన్' దరఖాస్తుదారులు ఎందుకు మిస్ అవుతున్నారన్న దానిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో మాట్లాడటం ద్వారా సిబ్బంది, విద్యార్థుల మధ్య సరైన కమ్యూనికేషన్, అవగాహన లేవన్న విషయాలు స్పష్టమయ్యాయి. ముఖ్యంగా దక్షిణ భారతదేశం నుంచి చాలా మంది ఆశావహులు అవకాశాన్ని కోల్పోతున్నారు. నిజాయితీగా ఎంపికైన ప్రతి ఒక్క అభ్యర్థి పట్ల నాకు అత్యంత గౌరవభావం ఉంది. అయితే, ఈ సమస్యకు సంబంధించిన ప్రాథమిక అంశాలను పరిష్కరించకపోతే కోట్లు ఖర్చు చేసినా ప్రయోజనం ఉండదు. దయచేసి దీన్ని నార్త్ వర్సెస్ సౌత్‌గా చూడకండి. భారతీయ సమైక్యతను కాపాడే అంశంగా దీన్ని చూడండి.**
>
> **- నాయిని అనురాగ్ రెడ్డి, ఎంటర్‌ప్రెన్యువర్**

స్థానిక గిరిజనులను అర్థం చేసుకుని, వారితో కనెక్ట్ అయ్యే సిబ్బంది మాత్రమే ఈఎంఆర్ఎస్‌కు ఎంపిక చేస్తే దాని లక్ష్యం నెరవేరుతుంది. ఇదిలా ఉంటే, మరో సంచలన విషయం.. ఒకే కుటుంబం నుంచి ఒకే తండ్రి పేరుతో చాలా మంది అభ్యర్థులు ఎంపిక కావడం. ఇది ఎలా సాధ్యం అంటే మాత్రం సమాధానం ఉండదు. అర్హత లేని అభ్యర్థులను ఎంపిక చేయడం, వేలాది మంది గిరిజన విద్యార్థులకు అన్యాయం చేసినట్టే అవుతుంది.



ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల పాత్రపై అనుమానాలు?

మొదటిపేజీ తరువాయి

ఛార్జిషీట్ సక్రమంగా దాఖలు చేయలేకపోయారు పోలీసులు. అరెస్ట్ చేసి 100 రోజులు దాటిపోయినా బెయిల్ రావడం లేదు.

ఇక్కడ మరోవిషయం కూడా ప్రధానంగా చర్చకు వస్తోంది. విచారణకు ముందు ప్రత్యేక పీపీ సాంబశివా రెడ్డి, డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ వెంకటగిరి(ఫోన్ ట్యాపింగ్ కేసు ఐవో) జడ్జి ఛాంబర్‌లోకి వెళ్లారంటూ నిందితుల తరఫు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. విచారణకు ముందు న్యాయమూర్తిని కలవడం లీగల్ ప్రొసీడింగ్స్‌కు విరుద్ధమన్నారు. ఇలాంటివి జరగకుండా చూడాలని కోరారు. ఇది కూడా కాస్త అనుమానం కలిగించే అంశంగానే ఉంది. జడ్జి ఛాంబర్‌లోకి వాళ్లు ఎందుకు వెళ్లారన్నది తీవ్ర చర్చనీయాంశమవుతోంది. పోలీసులు ఈ కేసు విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. పాలకులు ఆడిస్తున్న నాటకంలో పోలీసులు పావులుగా మారారని, అందుకే వాళ్లు ఆడిందే ఆటగా సాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. ఎలాంటి ఆధారాలు చూపకుండా, ఛార్జిషీటు దాఖలు చేయకుండా మూడు నెలలకు పైగా కాలాన్ని గడిపేశారని విమర్శిస్తున్నారు. తమకు కావలసినది అంశం దొరికేవరకు ఇలా కేసును సాగదీస్తూనే ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆర్థికంగానూ నిందితులను దెబ్బకొట్టాలని చూస్తున్నారన్న చర్చ జరుగుతోంది.



వానమ్మా.. ఒక్కసారన్నా వచ్చిపోవమ్మా

మొదటిపేజీ తరువాయి

వర్షాలు కురవాలని పలుచోట్ల రైతులు పూజలు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో వర్షాలు కురవక కరువు వచ్చే విధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో సంస్థాన్ నారాయణపురం, కట్టంగూర్ ప్రాంతాల్లోని మహిళలు వర్షాలు కురవాలని బిందెలతో రోడ్డుపైకి వచ్చి వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురవాలి..పంటలు పండాలి అంటూ వాడల్లో నినాదాలు చేస్తూ తిరిగారు. మరోవైపు సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలో వరుణ దేవా కరుణించు అంటూ వానలు పడాలని మహిళలు చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ వానదేవుడిని పూజించారు. ఇదిలా ఉంటే



మరో నేతన్న ఆకలి చావు

13కు చేరిన బలవన్మరణాలు

తెలంగాణం, నల్గొండ (జూలై 12): తెలంగాణలో మరో నేతన్న బలవన్మరనానికి పాల్పడ్డాడు. నల్గొండ జిల్లాకు చెందిన చేనేత కార్మికుడు ఏలె శంకర్ ఆదాయం లేక కుటుంబాన్ని పోశించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఏలె శంకర్ ఆత్మహత్యతో రాష్ట్రంలో ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న నేతన్నల సంఖ్య 13కు చేరుకుంది. గత ప్రభుత్వంలో నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్ల ద్వారా ఆదాయం వచ్చేది. ప్రతి ఏడాది రూ.350 కోట్ల విలువ చేసే బుతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్ల ద్వారా నేతన్నలకు పని కల్పించారు. చీరల పంపిణీతో మరమగ్గాల పరిశ్రమతో పాటు అనుబంధ రంగాల్లో పనిచేసే వేలాధిమందికి ఉపాధి లభించింది. కానీ కొత్త ప్రభుత్వంలో ఆర్డర్లు లేకపోవడంతో ఉపాధి కరువై నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.



స్విమ్మింగ్ పూల్‌లో కరెంట్ షాక్

16మందికి గాయాలు

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 12): స్విమ్మింగ్ పూల్ లో కరెంట్ షాక్ కొట్టి 16 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని ఓ ఫామ్ హౌస్లో శుక్రవారం చోటు చేసుకుంది. జల్‌పల్లిలో, నాంపల్లి ఆగాపురా ప్రాంతంలోని మూడు కుటుంబాలకు చెందిన 56 మంది ఫామ్ హౌస్ కు వెళ్లారు. వారిలో 16 మంది సాయంత్రం సమయంలో స్విమ్మింగ్ పూల్ లోకి దిగారు. ఈత కొడుతుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అవడంతో అంతా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమయంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.





సూర్యాపేట రూరల్‌లో ఇన్నోవా కలకలం

పోలీస్ స్టిక్కర్‌తో యథేచ్ఛగా దందాలు?

ఎస్సైకి తండ్రిగా ప్రచారం చేసుకుంటున్న వాహనదారుడు



తెలంగాణం, సూర్యాపేట(జూలై 12): సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ స్టిక్కర్‌తో ఉన్న ఈ వాహనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏపీ10 ఏక్యూ 0111 నెంబర్‌తో ఉన్న ఈ ఇన్నోవాపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజమైన పోలీసులదా లేక నకిలీలదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి? ఇటీవల కాలంలో సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ముందు తరుచూ కనిపిస్తుండటంతో అసలు ఈ వాహనం ఎవరిదన్న చర్చ మొదలైంది. అయితే ఈ విషయమై ఆరా తీయగా వాహనదారుడు చెప్పిన సమాధానం సరికొత్త చర్చకు దారితీసింది. డీజీపీ ఆఫీసులో తన కొడుకు ఎస్సైగా పనిచేస్తున్నాడని వాహనదారుడు చెప్పుకుంటున్నట్లు సమాచారం. సూర్యాపేట రూరల్ పరిధిలోని బాలెంల శివారులో వివాదంలో ఉన్న ఓ భూమి వద్దకు ఈ వాహనదారుడు ఎక్కువగా వెళుతున్నట్టు తేలింది. పోలీస్ స్టిక్కర్ అడ్డం పెట్టుకొని యథేచ్ఛగా భూదందాలు, సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఈ వాహనంపై దృష్టి సారించి, ఇది నకిలీ పోలీసులదా.. అసలు పోలీసులదా అన్న విషయం తేల్చాలని పలువురు కోరుతున్నారు. అసలే నకిలీల బెడత తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో త్వరగా తేల్చాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ కండువా

హస్తం గూటికి చేరిన ప్రకాశ్ గౌడ్



తెలంగాణం, హైదరాబాద్(జూలై 12): మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ కండువా కప్పారు సీఎం రేవంత్ రెడ్డి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ శాసనసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

రాష్ట్రంలో గంజాయి ఘాటు

రెచ్చిపోతున్న గ్యాంగులు

విచ్చలవిడిగా అమ్మాకాలు

మత్తులో నేరాలు, ఘోరాలు

అంతంత మాత్రంగానే చర్యలు





తెలంగాణం, సూర్యాపేట (జూలై 12): రాష్ట్రంలో గంజాయి ఘాటు గుప్పుమంటోంది. దాదాపు అన్ని జిల్లాలలో చాప కిందనీరులా గంజాయి వ్యాపించినట్టు కనిపిస్తోంది. పట్టణాల్లోనే కాకుండా పల్లెల్లో సైతం యువత మత్తులో ఊగిపోతున్నారు. జులాయిగా తిరిగే యువకులే కాకుండా డాక్టర్లు, ఇంజనీర్లు లాంటి ఉన్నత చదువులు చదివేవాళ్లు సైతం మత్తుకు బానిసవ్వడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్ తో పాటూ కొన్ని పట్టణాలు నగరాల్లో గంజాయి బ్యాచులు దారుణాలకు పాల్పడుతున్నాయి. దీంతో రోడ్లపైకి రావాలంటేనే జనాలు భయపడిపోతున్నారు. గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. గంజాయి మత్తులో యువకులు రెచ్చిపోయారు. స్థానిక అంజలి స్కూల్ సమీపంలో యువకుడిపై నలుగురు దాడి చేశారు. నడీ రోడ్డుపై భాదితుడి బట్టలు విప్పి చావబాదారు. అందరూ చూస్తుండగానే రాళ్లతో కొట్టారు. చుట్టుపక్కలవాళ్లు కాపాడేందుకు ప్రయత్నించగా వారిపై సైతం దాడికి యత్నించారు. అక్కడితో ఆగకుండా యువకుడిని కొడుతుండా వీడియోలు తీసి వాట్సాప్ లో షేర్ చేశారు. గతంలోనూ తన కొడుకును ఇలానే కొట్టారని బాధితుడి తల్లి ఆరోపిస్తున్నారు. ఇంత జరిగినా పోలీసు డిపార్ట్మెంట్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గత శుక్రవారం హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటిలో ఏకంగా జూనియర్ డాక్టర్లు గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబడటం కలకలం రేపింది. మణికందన్, అరవింద్ అనే జూడాల వద్ద 80 గ్రాముల గంజాయి గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లోని ఒక పబ్ లో గంజాయితో పాటూ డ్రగ్స్ తీసుకుంటున్నట్టు పోలీసులు గుర్తించారు. ఖాజాగూడలోని ది క్లేవ్ క్లబ్ పై రాత్రి నార్కోటిక్స్ బ్యూరో మెరుపు దాడి చేసింది. క్లబ్‌లో 55 మంది యువతీ యువకులు ఉండగా.. వారికి టెస్ట్ చేయడంతో 28 మంది గంజాయి తీసుకుంటున్నట్లు తేలింది. రాష్ట్రంలో ఇలా వరుస ఘటనలు చోటు చేసుకోవడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇంత జరుగుతున్నా చర్యలేవని ప్రశ్నిస్తున్నారు.



మళ్లీ తుపాకుల మోత

అనుమానితులను ప్రశ్నించిన పోలీసులు

గొడ్డలితో దాడికి యత్నం

కాల్పులు జరిపిన పోలీసులు

నాంపల్లిలో ఘటన

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 12): హైదరాబాద్□లో మరోసారి కాల్పుల మోత వినిపించింది. నాంపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం అర్ధరాత్రి పోలీసులు కాల్పులు జరిపారు. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో దుండగులు పోలీసులపై గొడ్డలి, రాళ్లతో దాడికి యత్నించారు. దుండగులు పరార్ అవుతుండగా పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరి తొడలోకి బులెట్ దూసుకెళ్లింది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని దోపిడీ దొంగలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉంటే వారం రోజుల క్రితం హైదరాబాద్ శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో దోపిడీలకు పాల్పడుతున్న పార్థు గ్యాంగ్ ను పోలీసులు గుర్తించగా వారు కత్తులతో దాడికి యత్నించారు. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరపడంతో దుండగులు లొంగిపోయారు. ఇలా వరుస ఘటనలు చోటు చేసుకోవడంతో నగరవాసులు వణికిపోతున్నారు.



సీఎం ఇలాకాలో అధ్వాన్నంగా సర్కార్ దవాఖానా!

వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి

వాచ్‌మెన్‌తోనే సెలైన్ ఎక్కిస్తున్న వైనం

తెలంగాణం, కొడంగల్(జూలై 12): సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ప్రభుత్వ ఆస్పత్రులలో నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్టు కనపడుతోంది. డాక్టర్లు కనపడరు. వైద్య సిబ్బంది ఎక్కడున్నారో తెలియదు. ఏకంగా వాచ్ మెనే సెలైన్ ఎక్కిస్తున్న వైనం. కొడంగల్ నియోజకవర్గం కోస్గి ప్రభుత్వ దవాఖానాలో పరిస్థితి ఇది. పేషంట్లు ఉన్నా సిబ్బంది పట్టించుకోవడం లేదంటూ గ్రంథాలయాల సంస్థ మాజీ ఛైర్మన్ శాసం రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. అసలు వైద్యం చేసే వాళ్లు ఉన్నారో లేదోనని, ఇక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆయన వాపోయారు. వాచ్ మెన్‌తో సెలైన్ పెట్టించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యూటీ రిజిస్టర్ కూడా మెయింటేన్ చేయడం లేదంటూ ఆరోపించారు. సమాజంలో ఓ హోదా ఉన్న తమకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఆస్పత్రి ఆవరణలోనే నిరసనకు దిగారు. వైద్యాధికారులు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

పాలనను గాలికొదిలిన రేవంత్ సర్కార్

సర్కారు దవాఖానాలపై కేటీఆర్ ట్వీట్



తెలంగాణం, హైదరాబాద్(జూలై 12): పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ తనదైన శైలిలో విమర్శలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలయ్యాయని శుక్రవారం ఎక్స్ వేదికగా ఘాటైన విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో సర్కారు వైద్యానికి జవసత్వాలు ఇచ్చింది కేసీఆర్ సర్కార్ అన్న ఆయన.. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు" అనే దశాబ్దాల దుస్థితి నుంచి "చలో పోదాం పదరో సర్కారు దవాఖానకు" అనే ధీమానిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కానీ, రేవంత్ సర్కార్ గద్దెనెక్కిన ఆరునెలల్లోనే సర్కారు దవాఖానాల్లో కనీసం మందు గోళీలు దొరకని దుస్థితికి దిగజార్చిందని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే.. గాలిలో దీపం, స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగానికి కొత్త రూపం అని గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టిన పోస్ట్‌ను కోట్ చేస్తూ ఈ పోస్ట్ పెట్టారు.



అభివృద్ధి పేరుతో విధ్వంసం వద్దు!

KADA ముందు ప్రజాసంఘాల ధర్నా

తెలంగాణం, కొడంగల్(జూలై 12): అభివృద్ధి పేరుతో పేదల భూములు తీసుకోవడం సమంజసం కాదని ప్రజాసంఘాలు హెచ్చరించాయి. కాడా(కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) కార్యాలయం ముందు చేపట్టిన ధర్నా విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొడంగల్‌లో ఉన్న 702 ఎకరాల సీలింగ్ భూములు తీసుకొని అభివృద్ధి చెయ్యాలని, ఆ అభివృద్ధికి తాము సహకరిస్తామని తెలిపారు. గత 3 నెలల నుండి కొడంగల్ మండలం అప్పయిపల్లి గ్రామంలో 19 సర్వే నంబర్ సాగు చేసుకుంటున్న పేదల భూములను మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం తీసుకుంటామని అధికారులు వచ్చి నిరుపేదలైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల భూములను గుంజుకోవడం సరైనది కాదన్నారు. తప్పని పరిస్థితుల్లో తీసుకోవాలనుకుంటే భూసేకరణ చట్టం 2013 లోని సెక్షన్ 10 ప్రకారం (1) మేము కోరినచోట భూమికి భూమి(2) ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం 50 లక్షల నష్టపరిహారం(3) ఇంటికో ఉద్యోగం,(4)250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, నిరుపేద భూభాధ్యుల పైన అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఇచ్చివేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం! ఈ ధర్నా ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు రమేష్ బాబు, LHPS జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్, DBSU జిల్లా అధ్యక్షులు లింగం సాయిలు, చిన్నికృష్ణ, మల్లేష్, కళాకారుల సంఘం కొత్తూరు బాలు 19 సర్వే నంబర్ భూ భాదితులు పకీరప్ప, అగ్గనూరు మల్లేష్, దుబ్బ బుగ్గప్ప, అమృతప్ప, మోతిబాయ్, పుష్పమ్మ, శానప్ప గౌడ్, కమలమ్మ, బుగ్గమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



జమ్మూ కశ్మీర్‌లో భూకంపం

పరుగులు తీసిన జనం

తెలంగాణం, జమ్మూకశ్మీర్ (జూలై 12) : జమ్మూ కశ్మీర్‌లో బారాముల్లా జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం భూమి ఒక్కసారిగా కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 4.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. మధ్యాహ్నం 12:26 గంటల సమయంలో ఈ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. కాగా, భూకంపం తీవ్రత స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. ఈ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా ఇళ్లు, కార్యాలయాల్లో నుంచి బయటకు పరుగులు తీశారు.



తిరుమల కొండపై విరిగిపడిన చెట్టు కొమ్మ

తెలంగాణం ఏపీ (జూలై 12): తిరుమల కొండపై ఉన్న జాపాలి క్షేత్రంలో ఆంజనేయ స్వామి దర్శనం కోసం వెళ్తున్న ఆమెపై ఒక్కసారిగా చెట్టు కొమ్మ విరిగి పడింది. దీంతో ఆమె కుప్పకూలిపోయింది. తీవ్రంగా గాయపడిన ఆమెను హుటాహుటిన ఆమెను హాస్పిటల్‌కి తరలించారు. తల, వెన్నెముకకు తీవ్రగాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. బాధితురాలి వివరాలు తెలియాల్సి ఉన్నది.

మండలంలో డెంగ్యూ పాజిటివ్ కేసులు

తెలంగాణం, వెల్గటూర్ (జూలై 12) : జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి వెల్గటూర్ మండలంలో రెండు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్ , మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పాతగూడుర్, ఎండపల్లి గ్రామల్లో ఒక్కో కేసు నమోదయ్యాయి అని తెలిపారు. బాధితులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

డ్రగ్స్‌కు యువత బానిస కావద్దు

పోలీసులకు సహకరించి సమాచారం ఇవ్వండి



తెలంగాణం, ములకలపల్లి (జూన్12) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రము లో ఏంపీటీసీ శనగపాటి మెహరమని సీతారాములు ఇంటి దగ్గర విలేకర్ల సమావేశంలో ములకలాపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి మాట్లాడుతూ రాష్టంలో అన్ని పట్టణాలు నగరాలు గ్రామాలలో కాలేజీలో స్కూల్ అన్ని చోట్ల గంజాయి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఒక ముఠాగా ఏర్పడి వారి వ్యాపారాలకు అడ్డు అదుపు లేకుండా యువతను ఆకర్షించే విధంగా గంజాయి మత్తులోకి దించుతున్నరు. గంజాయికి బానిసవుతున్నారు. చెడు వ్యసనాలకు బానిసై వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారు. అలా మీ జీవితాల్ని పాడుచేసుకోవద్దని యువతను కోరారు. నిషేధ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై తెలంగాణా నార్కోటిక్ బ్యూరో టీజీ న్యాబ్ గాని పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారని అన్నారు. గంజాయి నిల్వ, సరఫరా సంబంధించి సమాచారం ఇవ్వాలని ఇచ్చినా వారికి తెలంగాణా యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు 2లక్షల రివార్డు ఇస్తారని సున్నం నాగమణి ప్రజలకు తెలియపరిచారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి యువతకు ఉపాధి ఉద్యోగావాశాలు కల్పించాలని తెలంగాణా డ్రగ్స్ రహితరాష్ట్రంగాతీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శనగపాటి మెహరామని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్

తెలంగాణం, కరీంనగర్ (జులై 12) : తెలంగాణలో విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకివ్వాల్సిన దాదాపు 7 కోట్ల పైగా బకాయిలున్నాయని అన్నారు. అదే విధంగా ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కొత్త ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలని కోరారు.



చెట్లను ప్రతి ఒక్కరు నాటాలి

నాడు ముందు చూపుతో హరితహారం

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

తెలంగాణం, కరీంనగర్ (జులై 12): హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక, కమలాపూర్ జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ మండలాల్లో పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం చేపట్టగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులుతో కలిసి మొక్కలను నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హరితహార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని గత ప్రభుత్వం హరితహారం కోసం చాలా నిధులు కేటాయించిదని తెలిపారు. చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయి. చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనది ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలన్నారు. చల్లూరు గ్రామంలో హరితవనాన్ని ద్వారా 21 వేల మొక్కలను మామిడి జామ తో పాటు అనేక చెట్లను నాటారని అన్నారు. హరితహారం కార్యక్రమంలో గతంలో మోడల్ పార్క్ లాంటి పకృతివనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవార్డు తీసుకున్నారని అన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు వేయాలి

బీసీ సంఘం నేత ధనుంజయ నాయుడు



తెలంగాణం మఠంపల్లి (జులై 12) : రాజ్యాధికారం దిశగా బీసీలు వడివడిగా అడుగులు వేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మఠంపల్లి మండల సీపీఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య తో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో, ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క ఎమ్మెల్యేను బీసీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా రాజ్యాధికార వైపు మొదటి అడుగు పడుతుందని, ఆ వైపు బీసీలు ఐక్యం కావాలని తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత జిల్లాకు ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిపించుకుంటే రాజ్యాధికారం బీసీల వశం అవుతుందని అన్నారు. ఇది ఏమంత కష్టమైన పని కాదని అగ్రవర్ణాల వారు ఎన్నికలు రాగా అన్నారు. కేవలం 6% ఉన్న వర్ణాల వారు దశాబ్దాల తరబడి రాష్ట్రాన్ని దేశాన్ని ఏలుతున్నారని 92 శాతం గా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ఎందుకు అధికారం చేపట్టలేకపోతున్నాయో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. బీసీల డిమాండ్ లను దశాబ్దాల తరబడి పాలకులు పరిశీలిస్తూనే ఉన్నారు తప్ప పరిష్కారం చేయలేదని అన్నారు. రాజ్యాధికారం బీసీల చేతుల్లో ఉంటే ఎవరిని యాచించాల్సిన అవసరం లేదని, యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆయన కోరారు, ఈనెల 19వ తేదీన హైదరాబాదులోని రాజ్ బహదూర్ గౌడ్ హాల్లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర విస్తృత జనరల్ సమావేశం నిర్వహిస్తున్నామని సూర్యాపేటకు జిల్లాకు చెందిన బీసీలు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు మేనేజర్ కావాలి?





ఇన్చార్జి మేనేజర్‌తో ప్రయోజనం సున్నా!

ఎక్స్ ప్రెస్ బస్సులు లేక నానా అవస్థలు

తెలంగాణం, కరీంనగర్ (జులై 12) : హుజూరాబాద్ డిపోకు మేనేజర్ లేక ప్రయాణికులు ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ఇంతకుముందు డిపో మేనేజర్ గా పనిచేసిన సురేష్ అదే సంస్థకు చెందిన ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ మూడు నెలల క్రితం రెడ్ హ్యాండెడ్గా ఏసీబీ ట్రాప్ అయ్యారు. దీంతో అప్పటినుండి పూర్తిస్థాయి ట్రిప్పు మేనేజర్ లేక హుస్నాబాద్ డిపో మేనేజర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన చుట్టపు చూపుగా హుజురాబాద్ కు వచ్చి వెళ్తుండడంతో డిపోలో నెలకొన్న సమస్యలతో పాటు డిపో పరిధిలోని బస్టాండ్ లో నెలకొన్న సమస్యలు ప్రయాణికుల ఇక్కట్ల గురించి దృష్టి పెట్టలేకపోతున్నారు. హుజురాబాద్ డిపో పరిధిలో వారు 60కి పైగా బస్సులు ఉన్నప్పటికీ సగానికి పైగా స్క్రాప్ గా మారాయి. సుదూర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ బస్‌లు సరిపడా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో రిపేరుకు వచ్చిన బస్సులతో సైతం కాలం వెళ్లదీస్తున్నారు. పూర్తిస్థాయి డిపో మేనేజర్ ఉంటే నిత్యం డిపోను పర్యవేక్షించడమే గాక బస్టాండ్ల పరిస్థితిని ప్రయాణికుల అవసరాలను గుర్తించి రూట్ వారిగా బస్సులను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. కానీ కింది స్థాయి ఉద్యోగులు సరైన నిర్ణయాలు తీసుకోలేక నామమాత్రపు ట్రిప్పులతో అరకోర ఆదాయంతో డిపోను కొనసాగిస్తున్నారు. అయితే జమ్మికుంటలో నుండి నిత్యం హైదరాబాదుకు వందలాదిమంది రోడ్డు ప్రయాణం చేస్తుంటారు. జమ్మికుంట నుండి హైదరాబాద్ వరకు నడుస్తున్న ట్రైన్స్ కూడా ఈ మధ్యకాలంలో పలు మార్లు రద్దు చేయబడ్డాయి. దీంతో జమ్మికుంట నుండి నిత్యం హైదరాబాద్ కు వెళ్తున్న పిల్లల కోసం తల్లిదండ్రులు హైదరాబాద్ కు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో జమ్మికుంట నుండి ఉదయం 5 గంటలకు, ఉదయం 8 గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ కు ఎక్స్ ప్రెస్ బస్సులు ఉండేవి. వాటిని ఇప్పుడు రద్దు చేశారు. హుజురాబాద్ నుండి మాత్రమే హైదరాబాద్ కు ఒకటి రెండు బస్సులు మాత్రమే నడుపుతున్నారు. దీంతో జమ్మికుంట నుండి ప్రయాణం చేయాల్సినప్పుడు అనేకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చినప్పుడు కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రయాణికులు కూడా హైదరాబాద్ బస్సులు నడపాలని కోరారు. మంత్రి పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ డిపో మేనేజర్ లేకపోవడంతో హైదరాబాదుకు నడిసె బస్సులు ఇంకా మొదలు కాలేదు. ఇంతకుముందు ప్రతి మండలంలోని సగానికి పైగా గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది, ఇప్పుడు సగానికి తక్కువగా కూడా వెళ్లడం లేదు. హుజురాబాద్ నుండి గతంలో ఉన్న భీవండి బస్సులు రద్దు చేయడం, రోజు నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, తిరుపతి, గుంటూరు, కాకినాడ వంటి ప్రాంతాలకు వెళ్లే బస్సులు కూడా రద్దు చేయడం జరిగింది. హుజురాబాద్ డిపోకు పూర్తిస్థాయి డిపో మేనేజర్ ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు. హుజురాబాద్ నుండి జమ్మికుంటకు నడుస్తున్న మినీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు అయినప్పటినుండి కెపాసిటీకి మించి ఎక్కువమంది ప్రయాణం చేస్తున్నారు. మినీ బస్సులు గత కొన్ని సంవత్సరాల నుండి హుజురాబాద్, జమ్మికుంటకు, అప్పుడప్పుడు హనుమకొండ, కరీంనగర్ కు నడుస్తున్నాయి. అవి కూడా పూర్తిస్థాయిలో రిపేర్ కు వచ్చాయి. ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యతలు తీసుకుంటారో అర్థం కావడం లేదు. నిత్యం ప్రతి మినీ బస్సులో 60 మంది ప్రయాణికులు ప్రయాణము చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం స్పందించి హుజురాబాద్ డిపోకు కొత్త బస్సులతోపాటు ప్రయాణికులకు సురక్షితమైన త్రాగునీరు, ఎల్లప్పుడు మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులో ఉండేలా నిర్మాణలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తక్షణమే పూర్తిస్థాయి డిపో మేనేజర్ ను నియమించి డిపో పరిధిలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని హుజురాబాద్ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చింది..కానీ..!!

తెలంగాణం, ఢిల్లీ (జులై 12)

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆయనకు బెయిల్ మంజూరైంది. కాగా, ఈ కేసులో అరెస్ట్ అయిన ఆయనను ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఆయన తీహార్ జైల్లోనే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ రావడంతో.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగిసిన తరువాత జూన్ 2న తిరిగి లొంగిపోయారు. అనంతరం జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, ఈడీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత ఢిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలోనే సీబీఐ వేసిన కేసులో కూడా ఆయన అరెస్ట్ అయ్యారు. ఇక జూన్ 27 నుండి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ తరపు లాయర్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ఈడీకి వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్ లో ఆయనకు బెయిల్ లభించింది. కానీ, సీబీఐ వేసిన కేసులో కేజ్రీవాల్‌కు ఇంకా బెయిల్ రాలేదు. దీంతో ఆయన మరికొంత కాలం జైల్లోనే ఉండాలని అధికారులు తెలిపారు.

విద్యుత్ స్తంభంపై చనిపోయిన లైన్‌మెన్



తెలంగాణం, జనగామ (జూలై12): జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం వనపర్తి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి గురైఓ నిండు ప్రాణం బలి అయింది. విద్యుత్ లోపాన్ని సరిచేసేందుకు పోల్ పైకి ఎక్కిన కుక్కల మల్లేశం అనే ఓ ప్రైవేట్ హెల్పర్ ఎల్.సీలు తీసుకోవడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కరెంటు షాక్ కు గురై పోల్ పైనే మృతి చెందాడు. గతంలో కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒకరు చనిపోయారని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు మల్లేశం మృతి చెందడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డీఈ, ఏఈ లకు దేహశుద్ధి చేశారు.



కష్టజీవులకు అండ ఎర్ర జెండా

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం

తెలంగాణం, చేవెళ్ల (జూలై 12) : చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని అన్నారు. అధిక ధరలకు కళ్లెం వేయాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను జిఎస్టి లోకి తీసుకురావాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పేదరిక నిర్మూలన కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఆరోగ్యారంటీల అమలు పూర్తిగా అమలు కావటం లేదని రైతు భరోసా రైతు రుణమాఫీ మరియు పెంచుతామన్న పింఛన్లు వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, విజయమ్మ, వెంకటమ్మ, యాదగిరి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



నిరవధిక సమ్మె చేస్తాం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

తెలంగాణం, కొల్లాపూర్ (జూలై 12) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామి కి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్లకు 10 నెలల నుండి వేతనాలు ఇవ్వకుంటే వారు ఎలా జీవనం కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చాలీ, చాలని వేతనాలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి కడుపులు మాడుతున్న ఎందుకు కార్మికులకు వేతనాలు ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల బతుకులతో పాలకులు నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అన్నారు. పది రోజులలో పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ,అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రాము, లక్ష్మి, చందు, ఈశ్వర్, చెన్నమ్మ, కాసిం, మాబు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానించిన ఉపాధ్యాయులు

తెలంగాణం, చేర్యాల (జూలై 12) : సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో పదవ తరగతి ఫలితాలలో అధిక మార్కులు సాధించిన ఆకునూరు గ్రామానికి చెందిన దప్పు శ్రీజని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దప్పు శ్రీజ పదవ తరగతి ఫలితాల లో 9.7 GPA మార్కులు సాధించింది అని, ఆమెని ఆదర్శంగా తీసుకొని పాఠశాల విద్యార్థులు బాగా చదువుకొని ఎక్కువ మార్కులు సాధించి బంగారు భవిష్యత్తు కి దారులు వేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. గవర్నమెంట్ పాఠశాలలో కూడా ఇలాంటి ఫలితాలు తీసుకొస్తున్నమని తల్లి తండ్రులు అందరూ గమనించి తమ పిల్లలను గవర్నమెంట్ పాఠశాల, హాస్టల్‌లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్కులు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు శ్రీజ కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు శ్రీజని అభినందించారు.

కేజీబీవీ సిబ్బందిని రెన్యూవల్ చెయ్యాలి

తెలంగాణం, మంగపేట (జులై 12): ములుగు జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని వెంటనే రెన్యూవల్ చెయ్యాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హాట్కార్ సమ్మయ్య, పల్లె నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కేజీబీవీ లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని రెన్యూవల్ చేసి, ఒక్క ములుగు జిల్లాలో మాత్రమే చెయ్యకపోవడం చాలా అన్యాయం అన్నారు. ఇది జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రెన్యూవల్ చేయకపోవడం వలన మూడు నెలల నుండి వేతనాలు పొందలేకపొయ్యారు అన్నారు. దీనితో బోధన, బోధనేతర సిబ్బంది ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బందిని రెన్యూవల్ చేసి వారికి న్యాయం చెయ్యాలి అన్నారు. లేని పక్షంలో తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



ఘనంగా వేణుగోపాల స్వామి కుంకుమ పూజ

తెలంగాణం, చర్ల (జూలై 12) : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఖమ్మం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుదునూరు గ్రామంలో వున్నా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయం లో ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ధర్మాచార్యులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మూడు రోజులుగా భజనలు నిర్వహించారు. ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా కుదునూరు వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ముందుగా రేగుబల్లి భజన బృందంచే అంగరంగ వైభవంగా భజన నిర్వహించారు. అనంతరం ఆషాడ మాసం శుక్రవారం వేద పండితులు మాగి విశ్వనాథ శర్మ మహిళలచే కుంకుమ పూజ జరిపించారు. పూజ అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించి వేద పండితులు భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు నల్లపు శేషగిరిరావు,ధర్మాచా ర్యులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, శ్రీధర్, జనార్దన్ రావు,తోట విష్ణుమూర్తి, ఎడారి వెంకట రాజు, ఐనావోల శ్రీనివాసరావు, మహిళా భక్తులు రేగుబల్లి భజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకుడికి ఘన సత్కారం

తెలంగాణం, కరీంనగర్ (జులై 12) : హుజురాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి పి లక్మి నరసింహమూర్తి కి డాక్టరేట్ పొందిన సందర్భంగా శుక్రవారం అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నరసింహమూర్తికి చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. దీంతో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా.పి రాజేందర్ పర్యవేక్షణలో "కస్టమర్ పర్ సెప్షన్ టువర్డ్స్ డిజిటల్ బ్యాంకింగ్ ఏ సెలక్ట్ స్టడీ " అనే అంశంపై లక్ష్మీనరసింహమూర్తి పరిశోధన చేసి గురువారం డాక్టరేట్ పొందారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఘనంగా అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. పి ఇందిరాదేవి, బోధన, బోధనేతర సిబ్బంది డా.లక్మి నరసింహమూర్తిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరాదేవి మాట్లాడుతూ మూర్తి డాక్టరేట్ సాధించడం కళాశాలకు కూడా గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డా.పి దినకర్, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జి శ్రీనివాస్, ఉపన్యాసకులు ఎస్ మధు, గొడిశాల పరమేశ్, చారి, శ్యామలాదేవి, హరిప్రసాద్, సమ్మయ్య, స్వరూప, డా.స్వప్న బోధనేతర సిబ్బంది రాజ్ కుమార్, రమేశ్, శ్రీలత, స్పందన మరియు విద్యార్థినీ విద్యార్థులు డా.లక్ష్మీనరసింహమూర్తిని అభినందించారు.



నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

తెలంగాణం, సూర్యాపేట (జూలై 12) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు సెంటర్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు టూ వీలర్స్ ఫోర్ వీలర్ లకు సరియైన నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలిస్తున్నారు. గత రెండు రోజులుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో సుమారు 70 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ఐ సాయిరాం తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ తో పాటు నెంబర్ ప్లేట్లు తప్పకుండా వాడాలని ఆయన తెలిపారు, డ్రంకన్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఆయన అన్నారు ప్రతి ఒకరు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని ఆయన అన్నారు.



రేషన్ బియ్యం పక్క దారిపడితే క్రిమినల్ చర్యలు

ఆర్డీవో శ్రీనివాసులు

తెలంగాణం, హుజూర్‌నగర్ (జూలై 12) : రేషన్ డీలర్లు సకాలంలో రేషన్ కార్డుదారులకు బియ్యం సరఫరా చేయాలని, ఖచ్చితమైన సమయపాలన పాటించాలని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన గోపాలపురం, గరిడేపల్లి మండలం లోని రాయని గూడెం రేషన్ షాపులను ఆకస్మికంగా తణిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రేషన్ షాపులపై క్రమశిక్షణా చర్యల నిమిత్తం నోటీస్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే 6A కేసుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.ఇక పై తహసీల్దార్లు, గిర్దావర్లు ఇతర అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ తనిఖీల్లో డిటీసీఎస్ రాజశేఖర్, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్‌పై అవగాహన సదస్సు

తెలంగాణం, మందమర్రి (జూలై 12)



మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జి.ఎం ఎ.మనోహర్ అధ్యక్షతన సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఆవశ్యకత, అమలు పరచటం, కార్మిక సంఘాల పాత్ర అనే అంశంపై ఒక్క రోజు వర్క్ షాపు నిర్వహించారు. కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగం ఆధ్వర్యంలో సింగరేణి మందమర్రి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో శుక్రవారం సింగరేణి బెల్లంపల్లి రీజియన్, (మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి) ఏరియా ల జి.ఎంలకు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులకు, బెల్లంపల్లి రీజియన్‌లోని అన్ని గనుల, డిపార్ట్ మెంట్ల ఫిట్ సెక్రటరీలకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు హైదరాబాద్ రీజియన్ 2 మైనింగ్ డి.ఎం.ఎస్ ఎన్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పని ప్రదేశాలలో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్‌లను అనుసరించి, గనుల, డిపార్‌ట్‌మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో మన సేఫ్టీ మన బాధ్యత అని మనతోపాటు మనతోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా ఇక్కడ సేఫ్టీ మెనేజ్ మెంట్ ప్లాన్ ఆవశ్యకత, దాన్ని అమలు పరచటంలో ట్రేడ్ యూనియన్ పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ కె.గురవయ్య, జి.ఎం శ్రీరాంపూర్ సంజీవ్ రెడ్డి, జి.ఎం బెల్లంపల్లి రవి ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి.మొగిలి, ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరి ఎస్ కే.బాజిసైదా, మందమర్రి ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేశ్, శ్రీరాంపూర్ ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ ఎం.వి.ఎన్ చంద్రశేఖర్, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ బెల్లంపల్లి మదుసుదన్, బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘుకుమార్, ఆర్జీ 2 రీజియన్ సేఫ్టీ జి.ఎం కే.హెచ్.ఎన్.గుప్త, మందమర్రి ఏరియా సేఫ్టీ అదికారి రవీందర్, సేఫ్టీ డిపార్ట్ మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణమ్మ ఇనిస్టిట్యూట్‌తో అవగాహన ఒప్పందం

వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి

తెలంగాణం, రాజేంద్రనగర్ (జులై 12): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అండ్ సైన్స్ శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి, జీఎన్ ఐటిఎస్ ప్రిన్సిపల్ కె.రమేష్ రెడ్డి అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆధునిక టెక్నాలజీని వ్యవసాయ కార్యకలాపాలలో వినియోగించు కునేందుకు ఇరు సంస్థలు కలిసి పని చేయనున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, జీఎన్ ఐటిఎస్ అధికారులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో దీర్ఘకాలిక రుణాల పంపిణీ

తెలంగాణం, హుజూర్‌నగర్ (జూలై 12) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సమావేశం శుక్రవారం అధ్యక్షుడు జక్కుల నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో దీర్ఘకాలిక రుణాలు(గేదెలు)పొందినయల్లావుల నాగలక్ష్మి 4,37,500 కుక్కడపు రామయ్య 4,50,000 కి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, ఇందిరాల లక్ష్మీకందుల పద్మ, మీసాల శ్యాంసుందర్, గోసుల శ్రీను, కటారి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, భూక్య లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.



ఉమ్మడి మండలంపై డెంగ్యూ పంజా

నిర్లక్షం వద్దంటున్న వైద్యాధికారులు

తెలంగాణం, వెల్గటూర్ (జూలై 12) : ఉమ్మడి వెల్గటూర్ మండలంలో డెంగ్యూ వైరస్ పంజా విసురుతోంది .ఉమ్మడి మండలంలోని వెల్గటూర్ పీ ఎచ్ సి పరిధిలో నీ పాతగూడూరు సబ్ సెంటర్‌లో ఒక డెంగీ కేసు వచ్చిందని అన్నారు. అంబరిపేట న్యూ పీఎచ్ఎస్ పరిధిలోని ఎండపల్లి మండల కేంద్రంలో ఒక్కో కేసు నమోదయిాందని అన్నారు.ఐదుగురిని అనుమానితులను పరీక్షలు నిర్వహించామని తెలిపారు. 61ఇళ్ళలో దోమల మందులు పిచికారీ చేశామని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నిలారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరం, దగ్గు ,జలుబు వంటి లక్షణాలు ఉన్న మండల ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చి బ్లడ్ టెస్ట్ లు చేయించుకోవాలని సూచనలు చేశారు. ఒళ్ళు నొప్పులు వుంటే ఖచ్చితంగా రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ నిలారాపు శ్రీనివాస్, ఎంపిఓ శ్రీనివాస్ , హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్ , మండల వైద్యాధికారి శ్రావణ కుమార్, ఏ.ఎన్.ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మండల ప్రత్యేకాధికారి, సీపీఓ డి. కొమురయ్య

తెలంగాణం, వీణవంక (జూలై 12) : పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డి. కొమురయ్య అన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో పీహెచ్సీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేకాధికారి, సీపీఓ డి కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్సీలో ఇచ్చే మెడిసిన్తో పాటు, పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ ప్రభాకర్, డా కీర్తన, అంగన్వాడీ సూపర్వైజర్ శశికిరణ్మయి, పంచాయితీ కార్యదర్శి సంజీవ్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు పొదిల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ పాఠశాలలో గోరింటాకు మహోత్సవం

తెలంగాణం, మంథని (జూలై 12): కాకతీయ పాఠశాల మంథనిలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం రోజు గోరింటాకు మహోత్సవ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి హాజరై గోరింటాకు విశిష్టతను పిల్లలకు తెలిపారు. అనంతరం పిల్లలకు గోరింటాకు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు వల్ల చర్మ రోగాలు చాలా వరకు నిర్మూలించవచ్చని, ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల వారి ఇంట్లో శుభాలు జరుగుతాయని చెప్పారు. అదేవిధంగా గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని, దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి గని, వైస్ చైర్ పర్సన్ శ్రీపతి బానయ్యని, కౌన్సిలర్ వి.కే.రవి ని మరియు కార్పెంటర్ అసోసియేషన్ సెక్రటరీ సమ్మయ్యని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి మరియు పావని లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పదోన్నతి బాధ్యతలను పెంచుతుంది

మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి

తెలంగాణం, ఖిలాషాపూర్ (జూలై 12) : ఉద్యోగి తన పదవి కాలంలో ఎంతగానో ఎదురుచూసే పదోన్నతి అనేది తన కర్తవ్యంలో మరింత చురుగ్గా పనిచేయడానికి బాధ్యతలను పెంచుతుందని రఘునాథపల్లి మండల నోడల్ ఆఫీసర్ అన్నారు. ఖిలాషాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని జాఫర్ గూడెం ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఎస్‌జీటీ (స్కూల్ గ్రేడ్ టీచర్) హోదాలో పని చేసి ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతుల్లో భాగంగా అశ్వరావుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా భద్రు పదోన్నతి పొందారు. భద్రు వీడ్కోలు సమావేశానికి ప్రధానోపాధ్యాయుడు శాగ కైలాసం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర సాధకుడై తన పదునైన పుస్తక పఠనంతో విద్యార్థులకు కొత్త కొత్త విషయాలు నేర్పించడానికి ఎప్పుడూ సంసిద్ధులై ఉంటారని అన్నారు. తన వృత్తి రీత్యా బదిలీల్లో ఇలాంటి సర్వసాధారణంగా భావిస్తు ముందుకెళ్లాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలాషాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారతి రవీందర్, ఉపాధ్యాయినిలు సునీల, అనురాధ, పంచాయతీ కార్యదర్శి కోటి, సి.ఆర్.పిశ్రీనివాస్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వనాల్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి శిరీష

తెలంగాణం, మునగాల (జులై 12): ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలో ప్రజా సమస్యల్ని సత్వరమే పరిష్కరిస్తూ గ్రామీణ పల్లెల్లి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శిరీష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరకత్ గూడెం, కృష్ణానగర్ గ్రామాలలో సంపద వనాల్ని ఆమె స్థానిక అధికారులతో కలిసి అకస్మతికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక కృష్ణా నగర్ గ్రామంలో పారిశుధ్య కార్మికుల పనితీరుని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్ ని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ పల్లెల్ని ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు స్థానిక అధికార యంత్రాంగం ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా సంపద వనాల నందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పంచాయతీ కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణం, హుజూర్‌నగర్ (జూలై 12): హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎనిమిదవ వార్డు గోవిందాపురంలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలోని పూడికలు తీసి, బ్లీచింగ్ చల్లించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల చుట్టూ ఎటువంటి అపరిశుభ్రమైన వాతావరణం లేకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు నిలువ లేకుండా చేయాలన్నారు. దోమల నియంత్రణకు ప్రతి వార్డులో రాత్రి వేళలో ఫాగింగ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు

ప్రభుత్వ ఆదాయానికి బారిగా గండి

తెలంగాణం, కాటారం (జూలై 12):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గారె పల్లి, రేగులగూడెం, పోతుల్ వాయి, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామ శివారులో లావణి పట్టా భూముల్లో అక్రమ గృహ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ గ్రామ పంచాయతీ, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయితీల్లో,



ఎలాంటి అభివృద్ధి పనులు జరగనప్పటికీ అక్రమ నిర్మాణాలు ఆగడంలేదు. ఇటీవల కాలంలో లావటి పట్టా భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు జారీచేశారు. అయినా కూడా అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడంతో ఇంటి అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. కాటారం తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఏలాంటి అనుమతుల లేకుండా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్న తహశీల్దార్ చర్యలు తీసుకోకుండా ఉండటం లో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మామూల్ల లేక రాజకీయ ఒత్తిళ్లో తెలియదు కానీ కాటారం, గారె పల్లి,పోతుల్ వాయి, కొత్తపల్లి, మేడిపల్లి, ఇబ్రహీం పల్లి, రేగులగూడెం, గ్రామ శివారులో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇలాంటి భూముల్లో నిర్మాణాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీలకు నయా పైసా ఆదాయం సమాకూరడంలేదు. కానీ అధికారుల జేబులు మాత్రం నిండుతున్నాయి.ఇలాంటి భూముల్లో పదుల సంఖ్యలో అక్రమ గృహ నిర్మాణాలు జరుగడం తో సంబంధిత ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మామూల్లు (ముడుపులు) మామూలు గానే తీసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూములను కాపాడాలి అని ప్రజలు కోరుతున్నారు.



డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

తెలంగాణం, కరీంనగర్ (జూలై 12) : నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట జంట పట్టణాలలో ప్రైవేటు హాస్పిటల్లో కొంతమంది గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి వెళితే లింగ నిర్ధారణ పరీక్షల కోసం కొన్ని ప్రైవేటు క్లినిక్లకు పంపిస్తున్నారు. దాని ద్వారా చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ఆడపిల్ల అయితే అబార్షన్ చేసి వారి నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గత కొన్ని రోజుల క్రితం స్థానిక బస్టాండ్ లో పుట్టిన పసికందును మురికి కాలువలో పడేసిన దుర్ఘటన మరువకముందే పట్టణం లోని మాధవి నర్సింగ్ హోమ్‌లో ఓ వివాహితకు తనకు తెలియకుండానే అబార్షన్ చేసిన ఘటనను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రైవేటు హాస్పిటల్ పై గట్టి నిఘా పెట్టాలని గవర్నమెంట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్లు సైతం ప్రైవేటు క్లినిక్ లకు అనుసంధానంగా వ్యవహరిస్తూ కాసులకు కక్కుర్తి పడి ఈ అఘాత్యాల కు పాల్పడుతున్నారని అన్నారు.

దీనిపై కలెక్టర్, డీఎం హెచ్వో స్పందించి మాధవి నర్సింగ్ హోమ్ ని తక్షణమే సీజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ డిమాండు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు రాంచెంద్ర మాదిగ, జాతీయ నాయకులు మారాపెల్లి శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర ఎం ఎస్ పి నాయకులు తునికి వసంత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దేవునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

తెలంగాణం, భద్రాద్రి కొత్తగూడెం (జూలై 12): కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, రైటర్లు, టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదు అయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,భద్రాచలం సీఐ సంజీవరావు,దుమ్ముగూడెం సీఐ అశోక్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్,ఇల్లందు సీఐ సత్యనారాయణ,అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయానని ఫిర్యాదు.!

తెలంగాణం, పాలేరు (జూలై 12): మార్కుల జాబితాలు రెండు(ఎస్ ఎస్ సి మెమో), (ఇంటర్ మెమో) తో పాటు , బదిలీ సర్టిఫికెట్ (టీ సి) పోయినవి అని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండల పరిధిలోని బాచ్చోడు గ్రామానికి చెందిన దరావత్ రాజేశ్వరి, తండ్రి పేరు లక్ష్మీ నాయక్, 20 సం, అనే గిరిజన విద్యార్థినీ మే 20వ తారీకు సోమవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఖమ్మం చదువుకుంటున్న కాలేజీ కి వెళ్లి తిరిగి తమ స్వగ్రామం బచ్చోడు కు వచ్చిన తర్వాత సుమారు 07 గంట ప్రాంతంలో నా సర్టిఫికెట్ల కొరకు నా బ్యాగు తీయగా అందులో ఉన్న ఫైల్ మొత్తం కనపడలేదని, అందులో మూడు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఉన్నాయని తెలిపింది. మరుసటి రోజు నుండి జూలై పదో తారీకు వరకు ఎవరికైనా దొరికినచో తెచ్చి ఇస్తారని ఆశతో ఎదురుచూశానని, ఎంత చూసినా ఫలితం లేకపోవడంతో 11/072024న గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు.



చికెన్ వ్యర్థలును విడిగా డంప్ చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ

తెలంగాణం,మంథని (జూలై 12): మంథని మున్సిపల్ పరిధిలోని చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌తో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ 1వ వార్డు శ్రీపాద కాలనీ లోని పారిశుద్ధ్య నిర్వహణ గురించి స్థానిక కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి పాపారావు ని అడిగి తెలుసుకున్నారు. అలాగే మున్సిపాల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ని పరిశీలించి పాత డంప్ యార్డ్‌ని మట్టితో చదును చేసి చికెన్ వ్యర్థలు ను ప్రత్యేకంగా డంప్ చేయాలి అని ఆదేశాలు జారి చేశారు. కొత్త డంప్ యార్డ్ కోసం ఎక్లస్పూర్ శివారు లోని ప్రభుత్వ స్థలాన్ని రచ్చపల్లి లోనీ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి పాపారావు, వి.కె రవి, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన సదస్సు

తెలంగాణం, నూగూరు వెంకటాపురం (జులై 12): వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలోని పాఠశాలలో పిల్లల వ్యక్తిత్వం మరియు పిల్లల్లో న్యాయకత్వ లక్షణాల పై ఆవాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్.పి.ఎస్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరావు పాల్గొన్నారు. పిల్లల హక్కులు గురించి తెలియజేశారు. అందరు చదువుకొని విద్య జ్ఞానం పెంచుకోవాలని, పార్లమెంట్లో ఉన్న పదవుల ద్వారా మీలో నాయకత్వ లక్షణాలు పెంపొందాలని వివరించారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం,వాజేడు కోఆర్డినేటర్ హనుమంతు కామేష్ ,ప్రశాంత్, నరేష్,ఉష ,పద్మ ఇందిరా పాల్గొన్నారు.



వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తెలంగాణం తిరుమలగిరి (జూలై 12): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వార్డులో నందపురం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు. భావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలని అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యంగా తమ ఇళ్లలో వీధులలో బావుల వద్ద విరివిగా మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నిరోధించాలని కోరారు. చెట్లను విరివిగా పెంచడం మూలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పనుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కేశిడి సరళా యాదవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మూల అశోక్ రెడ్డి, డి అబ్బాస్, రాముగౌడ్, డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఆపితే కేసులు

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

తెలంగాణం, సూర్యాపేట (జూలై 12): రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేస్తున్నానని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్తతో ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట పార్కింగ్ చేసిన వాహనాలు కారణమైనాయి అన్నారు. రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు తప్పదని హెచ్చరించారు. రోడ్డు వెంట అందికారిక పార్కింగ్ చేసిన వాహనాలపై గడిచిన 6నెలల్లో జిల్లాలో 12955కేసులు నమోదు చేశామని తెలిపినారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, రోడ్లపై అజాగ్రత్తగా వాహనాలు నడపవద్దు అని కోరారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా పని చేసి రోడ్డు నిభంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ఎన్ఫోర్స్మెంట్ చేయాలని ఆదేశించారు.

పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

డీపీవో సురేష్ కుమార్

తెలంగాణం, మునగాల, (జులై 12): గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో పారిశుధ్యం విషయంలో అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామాన్ని వారు స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి వీధిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడువాయి గ్రామంలో గత 15 రోజులలో నుండి స్థానిక పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పారిశుధ్యం, మురుగు నీరు చెత్తాచెదారం పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు ఎన్నిసార్లు సలహాలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలు పట్టించుకోకుండా వ్యవహరించడం మూలంగానే గ్రామం



మొత్తం దోమలు ఈగల వ్యాప్తి తో ప్రతి వీధి లో అపరిశుభ్ర వాతావరణం తో గ్రామం మొత్తం జ్వరాల బారిన పడటానికి ప్రధాన కారణమని తాము గుర్తించామని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటిలోని మురుగు నీటిని పారబోస్తూ మురికి కాలవల్ని పరిశుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహిస్తూ శానిటేషన్ పనుల విషయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. విధుల పట్ల స్థానిక అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే జిల్లా స్థాయి అధికారుల దృష్టి తీసుకుపోయి కఠినంగా వ్యవహరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీవో భూపాల్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి సతీష్ ,పల్లె దావకాన డాక్టర్ వైష్ణవి, ఏఎన్ఎం సుచరిత, గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

క్లాస్ రూమ్‌లో పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్

తెలంగాణం, సూర్యాపేట (జూలై 12): శుక్రవారం గరిడెపల్లి మండలంలోని గడ్డిపల్లి లో గల తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని గ్రౌండ్‌ని, క్లాస్ రూములను పరిశీలించారు. ఇంటర్ ఫస్టియర్ బైపీసీ క్లాసును కలెక్టర్ సందర్శించారు. అక్కడ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు డి రవీంద్ర నాయక్ పిల్లలకు ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్ లోని ఫార్ములాల గురించి పిల్లలకు టీచర్ బోధిస్తున్నారు. గమనించిన కలెక్టర్ పిల్లలకు ఫార్ములాలను ఎలా గుర్తుంచుకోవాలో 35 నిమిషాలు స్వయంగా కలెక్టర్ ఫిజికల్ సైన్స్ లోని ఫార్ములాలు, వేగము, తోరణము, పై భౌతిక శాస్త్రంలో ఉన్న పాఠ్యాంశాలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాలలో సమస్యలు గురించి, ఉపాధ్యాయుల బోధన విధానం, అందరికీ అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రిన్సిపల్ బుడిగ వీరబాబు లెక్చరర్ రవీంద్ర నాయక్ ఉన్నారు.



నా పేరు వాడి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

తెలంగాణ, చెన్నూరు(జూలై 12): నియోజకవర్గంలో తన పేరు గానీ పార్టీ పేరు వాడి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే గడ్డం వివేక్ శుక్రవారం రోజున చెన్నూరు పర్యటనలో భాగంగా హెచ్చరించారు. నియోజకవర్గంలో అక్రమాలకు తావు లేదని, ఎవరైనా తాను కాంగ్రెస్ పార్టీ నేతనని, ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరుడినంటూ ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే వారికి అధికారులు సంహరించాల్సిన అవసరం లేదని, ప్రతీ ఒక్కరికీ చట్ట ప్రకారం మాత్రమే సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. అనంతరం గురువారం రోజున పోలీసులు విధుల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ మండలంలోని ముత్తెరావు పల్లి గ్రామంలో గత పదేళ్ల క్రితం నిల్వ చేసి ఉన్న ఇసుక దంపులను కొత్త ఇసుక దంపులుగా సృష్టించి సుందరశాల గ్రామ రైతులను దోషులుగా చేసి బైండొవర్ చేసిన ఉదంతాన్ని భాదితుల ద్వారా తెలుసుకొని పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చట్టం మన చేతుల్లో ఉంది కదా అని అమాయక ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని, న్యాయం కోసం వచ్చిన వారి నెత్తిన మరో భారం మోపేలా పోలీసులు ప్రవర్తించరాదన్నారు. ఇలాంటి చర్యలు మరోమారు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే వివేక్ హెచ్చరించారు.



ఇది ప్రజాపాలనా? నియంతృత్వ పాలనా?

స్కాలర్షిప్ లు అడిగితే విద్యార్థులపై కేసులా
ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్‌కు వేలాదిగా విద్యార్థులు

తెలంగాణం, భద్రాద్రి కొత్తగూడెం (జులై 12): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ పాల్వంచ స్థానిక ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు వేలాది మంది విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ గేట్ల వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. పోలీసులు అత్యుత్సాహంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను చెల్లాచెదురు చేసారు. ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేశారు. రోడ్డుపై లాక్కెళ్లారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా కమిటీ సభ్యులు జె యశ్వంత్ లపై నూతన భారత న్యాయ సంహిత చట్టం క్రింద అక్రమ కేసులు పెట్టి కోర్టు జడ్జి ముందు హాజరు పర్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. గత మూడేళ్లుగా ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడికి, ట్యూషన్ ఫీజులు చెల్లించలేక, పై చదువులకు వెళ్ళలేక 16 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ప్రజాపాలన అనీ, తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పదే పదే చెప్పుకుంటున్న సర్కార్ విద్యార్థులను డిమాండ్లను నెరవేర్చడానికి ఎందుకు తాత్సారం చేస్తోందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

తెలంగాణం, రాజేంద్ర నగర్ (జులై 12): శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ అయి వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిథి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి విచ్చేసి ప్రసంగించారు. సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గౌరవం ఉందని, మంచి గురువులను విద్యార్థులు ఎప్పుడు మరచిపోలేని తెలియజేశారు. ఈ పాఠశాలకు నూతన ఉపాధ్యాయులకు స్వాగతం చెప్పుతూ వారు నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తారని పాఠశాలకు మంచి పేరు తేవాలని చెప్పారు. కార్యక్రమంలో అప్పస్ చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు సుదర్శన్, వెంకటయ్య, రాజమహేంద్ర రెడ్డి, సుధాకర్, మొగులయ్య, అంజయ్య, జనార్ధన చారి, నరసింహ చారి, కరుణాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పంట నమోదు ప్రక్రియ చేపట్టాలి

సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలి
సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



తెలంగాణం, జయశంకర్ భూపాలపల్లి (జూలై 12) : జిల్లాలో వంద శాతం పంట నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖకు సంబంధించి రైతు భరోసా, పంట భీమా, పంట నమోదు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటు, వాటి తనిఖీ లు, మట్టి నమూనాలు సేకరణ, పంట దిగుబడి, లక్ష్యం, సాధింపు, వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వందకు వంద శాతం పంటనమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వానాకాలంలో పంటలను కాపాడు కోవడానికి తీసుకునే చర్యలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని పంటలకు సరిపడా యూరియా, డిఏపి, ఇతర ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎరువుల కృత్రిమ కొరత, ఎరువులను అధిక ధరకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి 15 రోజులకొకసారి పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయాలనీ, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

వర్షా భావ పరిస్థితులు నేపథ్యంలో వరి సాగుకు జాప్యం అవుతున్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నయంగా మొక్కజొన్న తదితర ఆరుతడి పంటల సాగు చేపట్టే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రానున్న 15 రోజుల్లో వర్షాలు పడనట్లయితే వరి సాగుకు అనుకూలత లేని కారణంగా ఆరుతడి పంటల సాగు విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఏదేని సహాయానికి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ 7288894787 నంబర్ కు నేరుగా కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణమ్మ ఇనిస్టిట్యూట్‌తో అవగాహన ఒప్పందం

వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి

తెలంగాణం, రాజేంద్రనగర్ (జులై 12): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అండ్ సైన్స్ శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి, జీఎన్ ఐటిఎస్ ప్రిన్సిపల్ కె.రమేష్ రెడ్డి అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆధునిక టెక్నాలజీని వ్యవసాయ కార్యకలాపాలలో వినియోగించు కునేందుకు ఇరు సంస్థలు కలిసి పని చేయనున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, జీఎన్ ఐటి ఎస్ అధికారులు పాల్గొన్నారు.



ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

కలెక్టరేట్ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

తెలంగాణం, కొల్లాపూర్ (జూలై 12) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు విద్యార్థులు శుక్రవారం భారీ ర్యాలీతో కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారా సింగ్ నాయక్ మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉన్నత విద్య అంధకారంలోకి నెట్టబడిందన్నారు. పేద విద్యార్థులు అందులో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సామాజికంగా వెనకబడ్డ విద్యార్థులు ఉన్నత చదువులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ పై ఆధారపడి చదువుతుందన్నారని అన్నారు. గత ఆరేళ్ల నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్లు అవసరం కాగా గత ఆరు సంవత్సరాల నుంచి 8214 కోట్ల బకాయిలు ఉందన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఖాళీగా ఉన్న లక్షల పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూలిపోతున్న స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ ఉపాధ్యక్షులు రాజేష్ గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జ్ ఏజీపీగా కట్కూరి వెంకట్రామిరెడ్డి

తెలంగాణం, మంథని (జూలై 12): మంథని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు ఇన్చార్జ్ ఏజీపీగా కట్కూరి వెంకట్రామిరెడ్డిని నియమిస్తూ శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కట్కూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తన నియామకనికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాన్యులకు న్యాయమందుల కృషి చేస్తానని ఆయన అన్నారు. కట్కూరి వెంకట్రాంరెడ్డి నియామకం పట్ల మంథని బార అసోసియేషన్ ఎక్యుకూటింగ్ కమిటీ, జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

పాకాల సరస్సు నీటిని విడుదల

పాకాల అభివృద్ధి కోసం శాశ్వత ప్రణాళికలు
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



తెలంగాణం, ఖానాపురం (జూలై 12): వర్షాకాలం పంట సాగుకై పాకాల సరస్సు నీటిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం పాకాల కట్టమైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం గేట్లు తెరిచి నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా పాకాల సరస్సు వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ పాకాల సరస్సు ఈ ప్రాంత రైతుల పాలిట కల్పతరువని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి గత యాసంగి పంటకు నీరందించామని అన్నారు. అదే తరహాలో భవిష్యత్తులో కూడా రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో దీర్ఘ కాలిక ప్రణాళికలు రచించి, తూములు మరమ్మతులు చేయించి, ప్రతి నీటిబొట్టును కూడా ఆదా చేసి రైతులకు అండగా ఉంటామని అన్నారు. పాకాల సరస్సు ప్రపంచంలోనే కాలుష్య రహిత సరస్సుగా 7వ స్థానంలో ఉన్నదని, దీనిని మరింత అభివృద్ధి పరచి, మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, గ్రామపార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో చర్ల బస్టాండ్

చిన్నపాటి వర్షా నికే చిత్తడి...!

తెలంగాణం, చర్ల (జూలై 12): చర్ల బస్టాండ్ సెంటర్ చిన్నపాటి వర్షానికి చిత్తడిగా మారింది. దీంతో రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో చెరువును తలపిస్తోంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బస్సు ఎక్కడానికి బురద నీటిని దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని నెలలుగా ఈ సమస్య ఉన్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు దారి తీస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. వెంటనే రోడ్డుపై మట్టి పోసి నీరు నిల్వకుండా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఇండ్ల స్థలాలు కేటాయించాలి

బీజేపీ ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్

తెలంగాణం, నూగూరు వెంకటాపురం (జూలై 13): ప్రతి ఏట గోదావరి ఉగ్రరూపం దాల్చే సమయంలో చాలా లోతట్టు ప్రాంతాలు గోదావరి ముప్పుకు గురవుతూ లోతట్టు ప్రాంతాల కుటుంబాలు నష్టపోతున్నాయని బీజేపీ ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్ అన్నారు. ఆ కుటుంబాలకి ఇండ్ల స్థలాలు కేటాయించాలని విజయ్ కోరారు. వెంకటాపురం మండలంలో వెంగళరావు పేట, టేకుల బోరు, తురసవానిగూడెం, పలు లోతట్టు గ్రామాలు గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ముంపు గురవుతున్నారని, ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పై అధికారులు దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, మండల రెవిన్యూ సీనియర్ యుడిసికి సమ్మయ్యకి ముప్పు కుటుంబాలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు కోగిల శ్రీను, కుంజ నరేంద్ర, బట్ట రవి కుమార్, బట్ట సురేష్, సదనపల్లి నాగేశ్వరరావు, మాటూరి ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై మెరుపు దాడి

తెలంగాణం, వికారాబాద్ (జూలై 12) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని నిటూర్ గ్రామంలో పక్కా సమాచారం మేరకు నీటూర్ గ్రామంలోని జట్టురి కనకప్ప తండ్రి కనకాద్రి కొత్త ఇంట్లో అదే గ్రామానికి చెందినా కొంత మంది పేకాట అడుతున్నారు అని సమాచారం వచ్చింది. వెంటనే దౌల్తాబాద్ ఎస్సై రవి గౌడ్ తన సిబ్బందితో కలిసి అట్టి పేకాట స్థావరంపై రైడ్ చేయగ మొత్తం పది మంది అట్టి ఇంట్లో కూర్చొని మూడు ముక్కలాట ఆడుతున్న వారిని అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి 29500/ రూపాయల నగదు, (8) మొబైల్ ఫోన్లు, 421 పేక ముక్కలను స్వాదిన పరుచుకొన్నారు. ఆ వ్యక్తులను, సొత్తును స్టేషన్‌కు తీసుకొని వచ్చి వారి పైన చట్టప్రకారం కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా చెట్లు నాటాలి

మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



తెలంగాణం, సూర్యాపేట (జూలై 12): చెట్లు లేకుంటె మానవ మనుగడ లేదని, చెట్లు లేకపోవడం వలన వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. శుక్రవారం నాడు నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్డుకు ఇరుపక్కల చెట్లను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో పట్టణంలో అత్యధికమైన చెట్లను నాటి ప్రకృతిని పచ్చదనంగా చేసిన ఘనత మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు దక్కుతుందని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి దాన్ని కాపాడుతూ ఇంటి చుట్టుపక్కల ఉన్న మొక్కలకు కావాల్సిన గాలిని నీరుని పొందే విధంగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, స్థానిక కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఆప్షన్ నెంబర్ వెంపటి సురేష్, ఇఇ జీడికె ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ వసుంధర, టి ఎస్ ఎం శ్వేత, సి ఓ సువర్ణ, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.